# కార్డియాక్ అరెస్ట్‌పై అప్రమత్తత అవసరం

- రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్, ।ఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీ.రమేష్‌బాబు
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కార్డియాక్ అరెస్ట్‌పై అధ్యాపకులకు అవగాహన సదస్సు

కార్డియాక్ అరెస్ట్‌పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్, ।ఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీ.రమేష్‌బాబు అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డీన్ ప్రమోషన్స్, కొలాబరేషన్స్, ఫ్యాకల్టీ అఫైర్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో '' హార్ట్ డిసీజెస్ : ఆరిజన్ అండ్ ప్రివెన్షన్ ₹ అనే అంశంపై అధ్యాపకులతో పాటు ఇతర సిబ్బందికి అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్, ।ఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీ.రమేష్‌బాబు మాట్లాడుతూ ఆధునిక జీవితంలో మద్యం, ధూమపానం, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం, వంశ పారంపర్యం, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒత్తిడి వంటి కారణాలతో ఎక్కువ మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారని వివరించారు. మొదట్లోనే వీటిని గుర్తించి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రాబోవు ముప్పును నివారించుకోవచ్చని తెలిపారు. కార్డియాక్ అరెస్టు సంభవించినప్పుడు మెదడుకు రక్త ప్రసరణ ఎంతో ముఖ్యమని చెప్పారు. గోల్డెన్ సమయంలో చికిత్సను అందించడం ద్వారా వ్యక్తి ప్రాణాల్ని ఏ విధంగా కాపాడవచ్చో వివరించారు. ముందుగా గుర్తించినట్లైతే 98 శాతం కార్డియాక్ అరెస్ట్‌లను నివారించవచ్చునని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కూడా బాడీ మాస్ ఇండెక్స్ లెవల్స్‌ను సరైన పద్ధతిలో ఉంచుకోవాలన్నారు. 5జీ అంబులెన్స్, టెలీమెడిసిన్ వంటివి త్వరగా అందుబాటులోకి రావాలన్నారు. గుండె జబ్బులపై అధ్యాపకులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఆయన కూలంకషంగా వివరించారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.